విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## తెలంగాణలో వడగళ్ల వాన



తెలంగాణలో భానుడి భగభగలకు విరామం ఇస్తూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత కొన్ని రోజులుగా 44-45 డిగ్రీల ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు అకాల వర్షాలు ఉపశమనాన్ని కలిగించాయి. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో ప్రకృతి బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంతో పాటు వడగళ్లు కురిసాయి. అయితే, ఉరుములు, మెరుపులతో పాటు కురిసిన భారీ వడగళ్ల వాన పలు జిల్లాల్లో జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వడగళ్ల వర్షాలు కురిశాయి. పలు ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలిచిపోవడంతో రవాణాకు అంతరాయం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

సంపుటి : 14 • సంచిక : 97 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 20 ఏప్రిల్ 2026 • పేజీలు : 8 • వెల 2/-

# విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !


ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా,



చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్దంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు

మిగతా 2వ పేజీలో..

## బాబు పుట్టినరోజు సందర్భంగా భువనేశ్వరి భారీ విరాళం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 20న తన 76వ పుట్టినరోజును జరుపుకోనున్నారు. ఈ విశేష సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ధర్మపత్ని నారా భువనేశ్వరి ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. పేదలకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల కోసం ఆమె రూ. 76 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. చంద్రబాబు వయసు 76 ఏళ్లు కావడంతో, దానికి తగ్గట్టుగా అదే సంఖ్యలో విరాళం ఇవ్వడం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

### రాష్ట్రవ్యాప్తంగా రేపు ఉచితంగా భోజన పంపిణీ

ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో అన్న క్యాంటీన్ సీఈవోకు భువనేశ్వరి స్వయంగా విరాళం చెక్కును అందించారు. ఈ నిధులతో ఏప్రిల్ 20వ తేదీన ?

మిగతా 2వ పేజీలో..

# చిన్నారుల కోసం నారా లోకేష్ గొప్ప నిర్ణయం

అరుదైన జన్యుపరమైన వ్యాధులతో పోరాడుతున్న చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ప్రాజెక్ట్ పునర్విక' కు శ్రీకారం చుట్టింది. అరుదైన జన్యు వ్యాధులతో బాధపడే చిన్నారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత మానవీయంగా స్పందించింది. కర్నూలు జిల్లాకు చెందిన 11 నెలల చిన్నారి పునర్విక ప్రాణాలను కాపాడేందుకు రూ.16 కోట్ల ఖరీదైన ఇంజెక్షన్‌ను అందించిన స్ఫూర్తితో, మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ఆమె పేరే పెట్టారు. కేవలం ఒక చిన్నారికి సహాయం చేసి ఆగిపోకుండా, రాష్ట్రవ్యాప్తంగా అరుదైన వ్యాధులతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వేలాది మంది చిన్నారులకు అండగా నిలవడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. తల్లిదండ్రుల ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా, ఖరీదైన వైద్యం ప్రతి బిడ్డకూ అందాలనే గొప్ప సంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమం ప్రారంభమైంది.

### ఖరీదైన చికిత్సకు శాశ్వత పరిష్కార మార్గాలు

సాధారణంగా అరుదైన జన్యు వ్యాధులకు అవసరమైన మందులు విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది, వీటి ధర కోట్లలో ఉంటుంది. ఈ సమస్యను అధిగమించడానికి 'ప్రాజెక్ట్ పునర్విక' ద్వారా ప్రభుత్వం ఒక పటిష్టమైన వ్యవస్థను నిర్మిస్తోంది. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ మందులపై పన్నులు తగ్గించడం, ప్రపంచవ్యాప్త ఫార్మా



కంపెనీలతో చర్చలు జరిపి తక్కువ ధరకే మందులు లభించేలా చూడటం ఇందులో భాగం. అంతేకాకుండా, ఇలాంటి ఖరీదైన ఇంజెక్షన్లు మరియు మందులను స్వదేశంలోనే తయారు చేసేలా భారతీయ ఫార్మా సంస్థలను, వైద్య నిపుణులను ప్రోత్సహిస్తూ దీర్ఘకాలిక వ్యూహాన్ని మంత్రి లోకేష్ సిద్ధం చేశారు.

### బాధిత కుటుంబాలకు ప్రభుత్వ అండ

తమ బిడ్డలకు అరుదైన వ్యాధి సోకిందని తెలిసినప్పుడు తల్లిదండ్రులు పడే మానసిక ఆందోళనను, ఆర్థిక

మిగతా 2వ పేజీలో..

# బెంగాల్ ప్రచారంలో స్థానిక ప్రజలను ఆశ్చర్యపరిచిన మోడీ

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ఒక సామాన్యమైన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భద్రతా వలయాలను పక్కన పెట్టి, సామాన్యుడిలా కిరాణా షాపులో పల్లీలు కొనుక్కోవడం స్థానికులను ఆశ్చర్యపరిచింది. పశ్చిమ బెంగాల్‌లోని ఝూమ్ ప్రాంతంలో ఎన్నికల ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ప్రధాని మోదీ ఒక్కసారిగా తన కాన్వాయ్‌ను ఆపాలని ఆదేశించారు. భారీ భద్రత మధ్య సాగుతున్న ప్రధాని వాహన శ్రేణి ఆగిపోవడంతో అసలేం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. కానీ, మోదీ కారు దిగి నేరుగా రోడ్డు పక్కన ఉన్న ఒక చిన్న కిరాణా షాపులోకి నడుచుకుంటూ వెళ్లడంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఏ దేశ ప్రధాని అయినా సాధారణంగా ప్రజల మధ్యకు వెళ్లడం అరుదు, అలాంటిది ఒక మారుమూల ప్రాంతంలోని షాపులోకి వెళ్లడం ఆ ప్రాంత ప్రజలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది.

సామాన్యుడిలా ముచ్చట్లు.. పల్లీల రుచి

షాపులోకి వెళ్లిన మోదీ అక్కడ కేవలం అతిథిలా



ఉండిపోకుండా, ఒక సాధారణ కస్టమర్‌లా మారిపోయారు. అక్కడున్న పల్లీలు (వేరుశనగలు), కొన్ని చిరుతిళ్లను స్వయంగా కొనుగోలు చేశారు. వాటిని తింటూనే, ఆ షాపు యజమానితో చాలా ఆప్యాయంగా మాట్లాడారు. ఆ ప్రాంత సమస్యల గురించి, వారి జీవనశైలి గురించి ఆరా తీశారు. కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించి నగదును కూడా ఆయనే స్వయంగా చెల్లించడం విశేషం. ప్రధాని తమతో అంత దగ్గరగా

మిగతా 2వ పేజీలో..

## నాగర్ కర్నూల్‌లో పంది కడుపులో పుట్టిన ఏనుగు పిల్ల!!



**మహబూబ్ నగర్ 19 ఏప్రిల్ 2026 ( చట్టం న్యూస్) :** నాగర్ కర్నూలు జిల్లాలో పెద్ద కొత్తపల్లి మండలం పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో పంది కడుపులో ఏనుగు పిల్ల జన్మించింది. అదే గ్రామానికి చెందిన పందుల వ్యాపారి కూరాకుల వెంకటయ్య అనే వ్యక్తి మొత్తం ఏడు పందులు రెండు పందులు చనిపోగా ఒక పంది కడుపులో ఏనుగు పిల్ల ఆకారంలో ఏనుగు జన్మించడంతో ఈ వింత సంఘటన బ్రహ్మం గారి కాలజ్ఞానం ప్రకారం నిజమైందని విషయం తెలుసుకున్న ఆ చుట్టుపక్కల గ్రామ ప్రజలు పందుల వ్యాపారి వెంకటయ్య ఇంటికి బారులు తీరి ఏనుగు పిల్లలు చూసి ఆశ్చర్యపడ్డారు. శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం ఒక్కొక్కటిగా నిజామవుతున్నాయని ప్రజల నమ్ముతున్నారు. ప్రపంచంలో జరగబోయే ఇంత సంఘటనలను నాడు రాసిన కాలజ్ఞాన ప్రకారంగా నెరవేరుతున్నాయని అందులో ఎలాంటి సందేహాలు లేవని ఇది ప్రపంచం మొత్తానికి ఒక వింత సంఘటనని చెప్పుకొనుచున్నారు. రాబోయే భవిష్యత్తు కాలంలో మరెన్నో వింత సంఘటనలు జరుగుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు

# మోదీపై విరుచుకుపడ్డ మల్లికార్జున ఖర్గే

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రధాని ప్రసంగం అంతా విపక్షాలపై బురదజల్లడానికే పరిమితమైందని, దేశాభివృద్ధి గురించి అందులో ఏమీ లేదని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ జపం.. మహిళల నిర్లక్ష్యం

ప్రధాని తన ప్రసంగంలో 59 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారని, కానీ దేశంలో సగభాగంగా ఉన్న మహిళల గురించి మాత్రం కేవలం కొన్నిసార్లు మాత్రమే మాట్లాడారని ఖర్గే ఎద్దేవా చేశారు. ప్రధానికి దేశ సమస్యల కంటే కాంగ్రెస్‌ను విమర్శించడమే ముఖ్యంగా మారిందని ఆయన ఆరోపించారు.

ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలనలో ప్రజలకు మిగిలింది నిరాశ, నిస్పృహలేనని ఖర్గే ధ్వజమెత్తారు. "గడిచిన దశాబ్ద కాలంలో గర్వంగా చెప్పుకోవడానికి ఒక్క పని కూడా లేదు. అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని విపక్షాలపై అబద్ధపు ప్రచారాలు చేయడం ద్వారా



ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని మోదీ అవమానిస్తున్నారు" అని ఖర్గే అభివర్ణించారు. ప్రధాని పదవిలో ఉండి అబద్ధాలు మాట్లాడటం దేశానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదని ఆయన హితవు పలికారు.

# ఎంపీ పురందేశ్వరికి కీలక పదవి?

రాజమండ్రి ఎంపీ మరియు ఏపీ బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి పేరు ప్రస్తుతం ఢిల్లీ రాజకీయాల్లో మారుమోగుతోంది. లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవికి ఆమె పేరును కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీనియర్ నాయకురాలిగా ఆమెకున్న అనుభవం ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ కీలక పదవి ఆమెకు దక్కితే ఏపీ రాజకీయాల్లో మరిన్ని మార్పులు వచ్చే అవకాశం ఉంది.


### ఏపీకి పెరగనున్న ప్రాధాన్యత

పురందేశ్వరికి ఈ అవకాశం దక్కితే అటు ఆంధ్రప్రదేశ్‌కు, ఇటు ఎన్టీఆర్ కుటుంబానికి జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభిస్తుంది. గతంలో ఆమెకు కేంద్ర మంత్రి పదవి లేదా స్పీకర్ పదవి వస్తుందని ప్రచారం జరిగినప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ రూపంలో ఆమెకు తగిన గౌరవం దక్కుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు కూడా

మిగతా 2వ పేజీలో..



## ఆల్ ఇండియా పర్మిట్ రద్దు చేసిన కేంద్రం!





ప్రైవేటు బస్సు ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఒకే దేశం, ఒకే విధానం' కింద ఇప్పటివరకు ఉన్న ఆల్ ఇండియా పర్మిట్ విధానాన్ని ప్రైవేటు ట్రావెల్స్ విషయంలో రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల కాలంలో ప్రైవేటు బస్సులు వరుస ప్రమాదాలకు గురవుతుండటం, భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలపై ఫిర్యాదులు రావడంతో ఈ కఠిన చర్యలు చేపట్టింది.

కొత్త నిబంధనలు ఏమిటి?

ఇకపై ప్రైవేటు ట్రావెల్స్ ఆపరేటర్లు తమ బస్సులను ఏ రాష్ట్రంలో తిప్పాలనుకుంటున్నారో, అదే రాష్ట్రంలో పర్మనెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల కలిగే ప్రధాన మార్పులు

మిగతా 2వ పేజీలో..

# విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !

**మొదటి పేజీ తరువాయి..**

పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్దంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

## చిన్నారుల కోసం నారా లోకేష్ గొప్ప నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి..**

భారానీ తగ్గించేందుకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. ఆర్థిక స్తోమత లేని కారణంగా ఏ ఒక్క చిన్నారి కూడా మృత్యువాత పడకూడదనే ఉద్దేశంతో, అవసరమైన ఆర్థిక సహాయాన్ని మరియు వైద్య సదుపాయాలను సత్వరం అందించేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. కేవలం మందులు అందించడమే కాకుండా, వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు తదుపరి సంరక్షణ విషయంలోనూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తోడుగా నిలవనుంది. లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం వేలాది మంది తల్లిదండ్రుల కళ్లలో వెలుగులు నింపుతోంది.

## బెంగాల్ ప్రచారంలో స్థానిక ప్రజలను ఆశ్చర్యపరిచిన మోడీ

**మొదటి పేజీ తరువాయి..**

కూర్చుని మాట్లాడటం చూసి షాపు యజమాని ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

**మిన్నంటిన నినాదాలు.. జనాల్లో జోష్**

ప్రధాని మోదీ అకస్మాత్తుగా ప్రజల మధ్యలోకి రావడంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నాయకుడిని అంత దగ్గరగా చూసిన స్థానికులు 'భారత్ మాతాకీ జై', 'జై శ్రీరామ్', 'మోదీజీ జిందాబాద్' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ ఘటన మోదీకి ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మరోసారి నిరూపించిందని విశ్లేషకులు భావిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు వారించినా, ప్రజల మధ్యకు వెళ్లడానికే తాను ఇష్టపడతానని ఈ చర్య ద్వారా మోదీ చెప్పకనే చెప్పారు. ఈ పల్లీల కొనుగోలు ఉదంతం బెంగాల్ ప్రచారంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## బాబు పుట్టినరోజు సందర్భంగా భువనేశ్వరి భారీ విరాళం

**మొదటి పేజీ తరువాయి..**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్లలో పేదలకు పూర్తి ఉచితంగా భోజనం అందించాలని ఆమె కోరారు. సాధారణంగా ఐదు రూపాయలకే లభించే ఈ భోజనం, రేపు ఒక్కరోజు మాత్రం పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఉచితంగా అందనుంది. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మించిన తృప్తి మరొకటి లేదని ఆమె పేర్కొన్నారు.

**పేదల పట్ల చంద్రబాబుకున్న మమకారానికి నిదర్శనం**

అన్న క్యాంటీన్లు పేద ప్రజలకు ఒక అమ్మలా అండగా నిలుస్తున్నాయని భువనేశ్వరి ఈ సందర్భంగా కొనియాడారు. అనుక్షణం పేదల సంక్షేమం కోసం పరితపించే చంద్రబాబుకు, ఆకలి తీర్చే ఈ కార్యక్రమం ద్వారా శుభాకాంక్షలు తెలపడం కంటే మించిన బహుమతి లేదని ఆమె ట్వీట్ చేశారు. ఈ నిర్ణయం పట్ల టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కార్మికులు, వలస కూలీలు మరియు సామాన్యుల పట్ల నారా కుటుంబానికి ఉన్న నిబద్ధతకు ఈ విరాళం ఒక నిదర్శనంగా నిలుస్తోంది.

## ఎంపీ పురందేశ్వరికి కీలక పదవి?

**మొదటి పేజీ తరువాయి..**

ఎంతో మేలు చేస్తుందని ఆమె మద్దతుదారులు ఆశిస్తున్నారు.

**నియామకంపై నెలకొన్న ఉత్కంఠ**

ప్రస్తుతం ఈ అంశంపై సోషల్ మీడియాలో మరియు రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కేంద్రంలోని పెద్దలు ఆమె అభ్యర్థిత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే, లోక్‌సభ నిర్వహణలో ఆమె పాత్ర చాలా కీలకం కానుంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉండటంతో అందరి దృష్టి ఇప్పుడు పురందేశ్వరి పైనే నెలకొంది.

## ఆల్ ఇండియా పర్మిట్ రద్దు చేసిన కేంద్రం!

**మొదటి పేజీ తరువాయి..**

ఇవే బస్సు తిరిగే రాష్ట్ర పరిధిలోని ఆర్‌టీఓ కార్యాలయంలోనే నమోదు చేయించుకోవాలి.
బస్సు యొక్క భద్రతను ధృవీకరించే ఫిట్‌నెస్ పరీక్షలు స్థానిక అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతాయి. దీనివల్ల పాతబడిన, కండిషన్ లేని బస్సులను అరికట్టవచ్చు.
ఇతర రాష్ట్రాల్లో తక్కువ పన్నుతో రిజిస్ట్రేషన్ చేయించుకుని స్థానికంగా తిప్పే పద్ధతికి చెక్ పడనుంది. దీనివల్ల ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాకు పన్ను రూపంలో భారీగా ఆదాయం సమకూరుతుంది.

ప్రమాదాల నివారణే ప్రధాన ధ్యేయం

ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రైవేటు బస్సు ప్రమాదాల సంఖ్య పెరగడంపై రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి విన్నవించాయి. పర్మిట్లు ఒకచోట, బస్సుల నిర్వహణ మరోచోట ఉండటం వల్ల అధికారులు భద్రతా తనిఖీలను కఠినంగా అమలు చేయలేకపోతున్నారు. తాజా నిర్ణయంతో ప్రతి బస్సుపై స్థానిక రవాణా శాఖకు పూర్తి నియంత్రణ ఉంటుంది. ఇది బస్సుల నిర్వహణ నాణ్యతను పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

# శతాబ్ది వేడుకల్లో మెరిసిన ఎన్బిఎం న్యాయ కళాశాల

**- అనుబంధ కళాశాలల్లో అగ్రగామి ఎన్.బి.ఎం లా కాలేజీ**

**(విశాఖపట్నం - ఏప్రిల్ 19) :** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్బిఎం న్యాయ కళాశాలకు ఉత్తమ అనుబంధ కళాశాల అవార్డు ప్రదానం చేశారు. అనుబంధ కళాశాలల విభాగంలో "బెస్ట్ పెర్ఫార్మింగ్ అఫిలియేటెడ్ కాలేజ్"గా ఎంపికైన ఈ కళాశాల విద్యా రంగంలో చేసిన సేవలకు గాను ఈ గుర్తింపు దక్కింది. ఈ సందర్భంగా ఎన్.బి.ఎం న్యాయ కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి అవార్డును స్వీకరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విగ్నాన్ విశ్వవిద్యాలయం చైర్మన్ ఎల్. రత్తయ్య మాట్లాడుతూ, విద్యా సంస్థలు నాణ్యమైన విద్యతో పాటు విలువలను కూడా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. అనుబంధ కళాశాలలు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకలు విద్యా రంగంలో కొత్త దిశను చూపిస్తున్నాయని, అనుబంధ కళాశాలలు మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

ఉన్నత విద్య కమిషనర్ భరత్ కుమార్ గుప్తా మాట్లాడుతూ న్యాయ విద్యను ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం అత్యవసరమని, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ అనుబంధ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, అనుబంధ కళాశాలల అభివృద్ధికి సమన్వయం అవసరమని తెలిపారు. గౌరవ అధ్యక్షుడు టి. బలరామ కృష్ణ, కార్యదర్శి జె. రామానాజీలు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ విద్యా నాణ్యత పెంపుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ టి.వి. కృష్ణ, రిజిస్ట్రార్ కె. రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఎన్.బి.ఎం కళాశాల డీన్ డి.వి.రమణ మరియు అధ్యాపక బృందం ఈ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



ANDHRA UNIVERSITY
Accredited by NAAC with A++ Grade & Score: 3.74
Centenary Celebrations 1926-2026
Certificate of Appreciation
This is to certify that N.B.M. Law College, VSP has been awarded this certificate under Best Performing Affiliated College Category among all AU Affiliated Colleges, Andhra University, in recognition of its valuable contributions and services in education.
This certificate is issued on the occasion of Affiliated Colleges Centenary Day Celebrations of Andhra University, Visakhapatnam.
Date: 18/04/2026
Place: Visakhapatnam
A CENTURY OF EXCELLENCE
PAVING THE PATH TO THE FUTURE
Prof. T.V. Krishna, Dean, CDC, Andhra University
Prof. K. Rambabu, Registrar, Andhra University
Prof. G.P. Raja Sekhar, Vice-Chancellor, Andhra University




# పదిలో కేంద్రీయ విద్యార్థుల ప్రభంజనం

- వంద శాతం పాస్ రిజల్ట్
- టాపర్స్ గా నిలిచిన నాలుగురు విద్యార్థులు
- ప్రశంసించిన ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19, (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు పదవ తరగతిలో ప్రభంజనం సృష్టించారు. గత నెల లో సిబిఎస్ఇ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా మహబూబాబాద్ జిల్లా కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న 27 విద్యార్థులు అందరూ పాస్ అయి వందశాతం ఉత్తీర్ణత సాధించారు. దీంట్లో నాలుగురు విద్యార్థులు టాపర్స్ గా నిలిచారు. మాలోతు అభినవ్ సింగ్ మొదటి స్థానం 93%, కందూరి తేజస్ 88%, ఎండి తౌసిఫ్ ఫర్హాన్ 83.4%, మలోతు భవ్య శ్రీ 82.% శాతం నిలిచి తమ ప్రతిభను చాటారు.

**ఉపాధ్యాయుల కృషి మరువలేనిది: ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్**

తమ పాఠశాలలోని విద్యార్థులు వంద శాతం రిజల్ట్ రావడం ఉపాధ్యాయుల కృషివల్లే అని పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయులు బృందం తమ దగ్గర ఉండటం వల్ల వంద శాతం రిజల్ట్ వచ్చిందని పేర్కొన్నారు. వివిద యాక్టివిటీలు, కమ్యూనికేషన్ డెవలప్మెంట్ లు తమ విద్యాబోధన లో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు, పాస్ అయిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

**డీఎస్పీ తిరుపతిరావు**


**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19,(చట్టం న్యూస్) :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని లైన్స్ క్లబ్ లో విజయ్ గ్యాస్ట్రో అండ్ లివర్ క్లినిక్ సహకారంతో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ సమాజానికి సమాచారం చేరవేసే జర్నలిస్టులు తమ పనిలో బిజీగా ఉండి సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల గ్యాస్, లివర్ సంబంధిత సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ఫైబ్రో స్కాన్ వంటి ఆధునిక పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గ్యాస్ట్రో వైద్యులు డాక్టర్ విజయ్,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వీరన్న మాట్లాడుతూ ఫైబ్రో స్కాన్ చేయించుకోవడం వలన కాలేయం పనితీరు ఎలా ఉందో తెలిసిపోతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల లివర్ పనితీరు మెరుగుపడుతుందని అలాగే బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ తాగాలని సూచించారు. మన అవయవాల్లో ప్రధానమైనది కాయలేమని దానిని జాగ్రత్తగా కాపాడుకోవాలని దానిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, యూనియన్ నాయకులు ఉప్పల రంగా, ఉమ్మగాని మధు, యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ పద్మం ధనలక్ష్మి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





# మహిళ సాధికారితే ప్రభుత్వ ధ్యేయం

**మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**



**పెగడపల్లి, ఏప్రిల్ 19( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో మహిళా సంఘాలక గొర్రెల పెంపకం కోసం యూనిట్ కి రెండు లక్షల చొప్పున ఇద్దరి లబ్ధిదారులకు ఐకెపి ఎపిఎం రవి వర్మ తో కలిసి 4,00000/-లక్షల చెక్కులు పంపించేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళల కోసం ఎన్నో విధాలుగా స్కీములు ప్రవేశ పెడుతూ పావలా వడ్డీకి లోన్లు మంజూరు ఇస్తూ ఆవుల వడ్డీ రుణమాఫీ చేస్తూ మహిళలకు బస్సు సర్వీసులు కేటాయిస్తూ మహిళా సాధికార సాధించడానికి ఎన్నో విధాలుగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## పిఎసిఎస్ సభ్యుని కుంబానికి ఆర్థిక సాయం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 19 చట్టం ప్రతినిధి :** శోభనాపురం,గ్రామాకు చెందిన లోన్ సభ్యులైన దారపనేని సత్యనారాయణ గారు అనారోగ్యంతో మరణించారు. వారికి శోభనాపురం గ్రాజా చైర్‌పర్సన్ నలజాల హరి బాబు గారు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నక్కనబోయిన వేణు గారు, ఉప సర్పంచ్ నల్లూరు నాగమల్లేశ్వరరావుగారు, చీఫ్రా ఐజ వైస్ చైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు గారు, మాజీ మండల తెలుగు రైతు అధ్యక్షులు జమ్ముల సురేష్ గారు, మరియు సంఘ సిబ్బంది, గ్రామ పెద్దలు కలిసి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం శోభనాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి రూ. 10,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది.



# హిందూ సమ్మేళనం నిర్వహణ కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా అంకమల రమేష్,**



**పెగడపల్లి, ఏప్రిల్ 19 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని బతికే పెల్లిలో ఉప మండల (బతికే పెల్లి. మద్దులపల్లి, అరవెల్లి, దోమలకుంట, సుద్దపెల్లి, లింగపూర్, శాలపల్లి )జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి నిర్వహించుట కొరకు నిర్వహణ కమిటీని బతికే పెల్లిలో ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది దీనికి అధ్యక్షులుగా అంకమల రమేష్, మద్దులపల్లె అలాగే గౌరవాధ్యక్షులు చెట్టి బాలయ్య,లింగాపూర్,అలాగే గౌరవాధ్యక్షులు తాటిపర్తి అంజన్న,బతికేపల్లి,ఉపాధ్యక్షులు :నిమ్మరాజు, సుద్దపల్లి పన్నా టి రాము మోహన్, సుద్దపల్లి , తోట శ్రీనివాస్, లింగాపూర్, రాగల శంకర్, మద్దులపల్లి, కస్తూరి శారద, ఆరవెల్లి, బాలుసాని ప్రవీణ్,బతికేపల్లి, పొన్నం రాయమల్లు, శాలపల్లి,ప్రధాన కార్యదర్శులు శోభన్ బాబు, ఆరవెల్లి, వెలకంటి లింగన్న,మద్దులపల్లి, బాలుసాని ప్రశాంత్, దోమలకుంట, బాలుసాని మురళి,దోమలకుంట కార్యదర్శి :దావు రజిత, మద్దులపల్లి రాగాల లక్ష్మి, మద్దులపల్లి సుంకేజమున,బతికేపల్లి గుంటి రేణుక, మద్దులపల్లి బాలుసాని జ్యోతి,బత్కేపల్లి జుంజూరు వసంత, బతికే పెల్లి 21 కార్యవర్గ సభ్యులనూ ఈరోజు నియమించడం జరిగింది.

# కవితక్క నాయకత్వంలో పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

- కరీంనగర్ జిల్లా నుండి దాదాపు రెండు వేల మందిని సభకు తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు.
- జిల్లాలో మండలాల వారిగా జాగృతి నాయకులకు బాధ్యతలు.
- తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా స్థాయి సమావేశాన్ని ఈరోజు ప్రయివేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది.
- గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా అధ్యక్షుడు
- తెలంగాణ జాగృతి, కరీంనగర్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 19 ,(చట్టం బ్యూరో) :** ఇందులో ముఖ్యంగా తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా ఆవిర్భవిస్తున్న సందర్భంగా కరీంనగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని నిర్ణయించడం తోపాటు ఇందులో మండలాల వారీగా బాధ్యులను నియమించుకొని జన సమీకరణకు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన కవితక్క నాయకత్వంలో తెలంగాణ జాగృతి నూతన రాజకీయ పార్టీగా రూపాంతరం చెందుతున్న సందర్భంగా కరీంనగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున వెళ్లి కవితక్క నాయకత్వానికి మద్దతు ప్రకటించాల్సిన అవసరం ఉందని. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కవితక్క ఒక్కరే కృషి చేస్తున్నారని వారు అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి కవితక్క కాబోయే ముఖ్యమంత్రి అని కేవలం జాగృతి ఒక సంస్థగానే రాష్ట్రంలో ఉన్న స్థితిగతుల మీద ఇక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందుల మీద అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన చరిత్ర జాగృతి సంస్థకు కవితక్కకు ఉందని రేపు రాజకీయ పార్టీగా రూపాంతరం చెందిన తర్వాత కూడ తెలంగాణ రాష్ట్రంతో పాటు కరీంనగర్ జిల్లా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కవితక్క నాయకత్వంలో జాగృతి కృషి చేస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్, బసవేణి రాజేందర్, బండమీద అంజయ్య, తోగోటి తిరుపతి, గాలిపల్లి రత్నాకర చారి, ఎండి సల్మా, జంగా అపర్ణ సాగర్, కుతాడి రజిత, పల్లె శారద, మ్యక వినోద్, ఎండి రజి, బత్తిని సాగర్ గౌడ్, గువ్వ శ్రీనివాస్, కాంతాల రోజా రెడ్డి, కొలిపాక గౌతమి, యండి అసియా సుల్తానా, గాజుల నవ్య, పుల్లురి అంజలి, గర్శకుర్తి విద్యాసాగర్, సిపెల్లి వెంకటేష్, బండ అశోక్, దిటి శిరిష రమేష్, వొద్దుల వాణి, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి

- జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి
- జనగణన 2027పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు జిల్లాలో శిక్షణ ప్రారంభం





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఏప్రిల్ - 19,( చట్టం బ్యూరో ) :** జనగణన - 2027 ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి సూచించారు. జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ, గంభీరావుపేట, తంగళ్ళపల్లి, కోనరావుపేట, వేములవాడ రూరల్ మండలంలో ఆదివారం శిక్షణను మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. వేసవి నేపథ్యంలో ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో శిక్షణకు హాజరయ్యే వారికి భోజనం, ఇతర వసతులు సరైన విధంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శిక్షణ కేంద్రాలను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పరిశీలించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. శిక్షణలో జన గణన జిల్లా ఇంచార్జి తిరుపతి, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ యాక్ట్స్ అవేర్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం



ఆగిరిపల్లి మండల కేంద్రము, జిల్లా పరిషత్తు హైస్కూల్ సమీపమున, మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ" ఇండియన్ యాక్ట్స్ అవేర్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు ఆధ్వర్యంలో" ఏర్పాటు చేసిన చలివేంద్రం, ఈదర జెడ్.పి.హేచ్. ప్రధానోపాధ్యాయురాలు, సందిపాము శారదా అజరయ్య, విశ్వభారతి నవోదయ సైనిక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సయ్యద్ లాల్ సాహెబ్, అఖిల భారత బహు జనులు సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షుడులు మనవల ఆంజనేయులు,ప్రారంభోత్సవం చేశారు, అనంతరం క్రొత్త ఈదర మాజీ సర్పంచ్ బెక్కం రాజగోపాల రావు, సంస్థ ఆగిరిపల్లి మండల చైర్మన్ పలగాని పాపారావు, వైస్ చైర్మన్ బోడ్డు పుల్లయ్య, మజ్జిగ పంపిణి చెయ్యగా, ఈ సందర్భంగా" అతిదులు మాట్లాడుతూ, గడచిన 15 సం" నుండి అయ్యంకి సురేష్ బాబు వేసవి కాలంలో" చలివేంద్రం ఏర్పాటు చేసి ఎందరో ప్రయాణికుల దాహార్తిని చల్లని నీటితో తీర్చడం, ఎండకి అలసిన వారు విశ్రాంతి తీసుకొనుటకు షెల్టర్ ఏర్పాటు చేయుట ఎంతో అభినందనీయమని, కోట్లు ఆస్తులున్నా సాటి మనిషికి సహాయం చేయుట, సమాజం పట్ల శ్రద్ధ, ఉన్నవారు అరుదని, అను నిత్యం అయ్యంకి సురేష్ బాబు సమాజ శ్రేయస్సు కోరకు విద్య, యువత సక్రమ మైన మార్గం, భారతీయ చట్టాలపై, సమాజ హితము కోరకు చేయుచున్న కృషి ఏనలేనిదని అన్నారు, ఈ కార్యక్రమంలో" ఆర్గనైజేషన్ గన్నవరం మండల చైర్మన్ మేట్లపల్లి సాంబయ్య, సి.పి.యం.నాయకులు, సత్తు కోటేశ్వరరావు, సంస్థ సభ్యులు, దినేష్, దొండపాటి కోటేశ్వరరావు, యలమర్తి భవానీ శంకర్, ప్రేమ్ నరసింహన్, అయ్యంకి యశ్వంత్ కుమార్, స్థానికులు పలగాని రాంబాబు, దేవరపల్లి రమేష్, నల్లూరి సునీత కుమారి, నానా రావు, కలపాల అజయ్, సయ్యద్ లాల్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

# అనుముల వీర,బైలిక మహేందర్‌లకు దళిత రత్న అవార్డులు

**మాల సంగం అధ్యక్షుడు మాస శేఖర్, సెక్రెటరి మంచినీళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఘన సన్మానం**



**ఉప్పల్,19 ఏప్రిల్ (చట్టం) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, మేడ్చల్ మల్కాజ్గిరి అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న చిల్కానగర్ వాసులు అనుముల వీర,బైలిక మహేందర్. తెలంగాణలో దళిత వర్గాల అభ్యున్నతి, సామాజిక సేవ,ఉద్యమాలలో కృషి చేసిన వారికీ దళిత రత్న అవార్డు ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణ మాలి దశ ఉద్యమ కారుడు,మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అనుముల వీర,గాయకుడు, కళాకారుడు బైలిక మహేందర్ లకు చిల్కానగర్ మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు అనుముల వీర,బైలిక మహేందర్ మాట్లాడుతూ మాల సంఘం సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతూ, మాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన దళిత సంఘ నాయకులు బిట్ల వెంకటేష్ కి,మాస శేఖర్ కి,నీరుడు అంజాన్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.అంబేద్కర్ ఆశయసాధనకై ఎల్లా వేళల ముందుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో మాస శేఖర్, మంచినీళ్ల శ్రీనివాస్, కొండ్ర లింగస్వామి,దేవి పురుషోత్తం,కొంగర రామ చంద్రం, బెజ్జం రవి,పొడిశెట్టి కృష్ణ,కొమ్ము రాజశేఖర్, మాస దామోదర్, శ్రీనివాస్, పడిగం రాంనర్సయ్య, సాయి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు..



# కొత్తపల్లి చెరువు సుందరీకరణ మరియు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన ;



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 19 ,(చట్టం బ్యూరో) ;** 20-4-2026 సోమవారం నాడు అమృత్ 2.0 లో భాగంగా రూ: 2.86 కోట్లతో చేపటనున్న కొత్తపల్లి ఊర చెరువు సుందరీకరణ పనులను ఉదయం 9:30 గంటలకు లికేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నారు అని కొత్తపల్లి 17 వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవితా చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి 17 వ , 18 వ డివిజన్ ప్రజలు, బీజేపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు.

# అయితుపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**పెగడపల్లి, ఏప్రిల్ 19( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఐతుపల్లి గ్రామంలో పిఎసిఎస్ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ స్థానిక సర్పంచ్ మేకల అంజమ్మ -మల్లయ్య,జిల్లా ఉపాధ్యక్షులు వరుగల శ్రీనివాస్ ,తాసిల్దార్ ఆనంద్ కుమార్, పిఎసిఎస్ ఇన్చార్జి మల్లేశం, సీఈవోలు గోపాల్ రెడ్డి,సంకిటి రవీందర్,ఏపిఎం రవివర్మ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శి మంజుల, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్,చెట్ల కిషన్,లింగంపల్లి మహేష్, చౌటు లావణ్య -గంగాధర్, బాలసాని శ్రీనివాస్,మన్నే గంగారాజ్యం, అడుప తిరుపతి,అంజి నాయక్, సర్పంచి,ఉప సర్పంచ్లు, వార్డ్ నెంబర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగిన వ్యక్తిత్వ వికాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి







**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 19,( చట్టం బ్యూరో) :** విద్యార్థులు ఆశయాలను ఏర్పాటు చేసుకోవాలని 7మరియు కృషి చేసి వాటిని సాధించి సమాజంలో ఉత్తమ స్థానంలో స్థిరపడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు విజయవాడలోని ఏ కన్వెన్షన్ లో కాలేజ్ మెంటార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి వ్యక్తిత్వ వికాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రతి విద్యార్థి కూడా కృషిచేసి ఉత్తమ స్థానాలలో సమాజ హితంగా మెదిలి ఖ్యాతి గడించాలని వారు సూచించారు. సమాజంలో వెలబడుతున్న మార్పులు కనుగుణంగా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏం సతీష్ రెడ్డి గారు, ఛాన్సలర్ -ఆదిత్య యూనివర్సిటీ, రమణ భూపతి గారు, సీఈవో - లి క్వాలిటీ థాట్స్, సుధీరిసంద్ర గారు, వ్యవస్థాపకులు - పేరంట్ షాలా, గాయత్రి అరవింద్ గారు, అభ్యాస పునరావాస కేంద్రం, జి.శ్రీనివాసరావు గారు, కేఎల్యు యూనివర్సిటీ ప్రముఖ ప్రతినిధి మరియు తదితరులు పాల్గొన్నారు విద్యార్థులందరూ వారి యొక్క సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ;


**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 19,( చట్టం న్యూస్ ) :** రాష్ట్రంలోనే చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం లో శ్రీ కొండ పోచమ్మ తల్లి ఆలయానికి రూ.50 లక్షలతో వేసిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. పోచమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా గెలవాలని మొక్కానని, పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో తాను గెలిచానని అన్నారు. అప్పుడు ఇచ్చిన హామీ మేరకు తాను ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నానని, ఇంకా ఏం పని కావాలన్న తాను చేస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్ లు అందజేశారు. పలువురు ఆయా సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అంతకుముందు కొదురుపాకలో బల్క్ మిల్క్, అంగన్వాడీ భవనాలకు, బస్ స్టాండ్, పైప్ లైన్ నిర్మాణానికి, వారసంత పనులకు భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు, నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహుజన నాయకుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సుంకె రవిశంకర్



**బోయినిపల్లి మండలం / ఏప్రిల్ 19 ,(చట్టం బ్యూరో) :** బోయినిపల్లి మండల రామన్నపేట గ్రామ మాజీ సర్పంచ్, బహుజన సమాజ్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కన్నం రఘు, నిన్న అనారోగ్యంతో చనిపోగా, వారి పార్థివ దేహానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు.ఆయన పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన స్వామి

# శ్రీకాళహస్తీశ్వరుడు






**క్షేత్ర పురాణము**

సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన రామసేతు వంతెన. సువర్ణముఖి నది ఈ కోవెలకు పశ్చిమ వాహినిగా ప్రవహిస్తూ వున్నది.

## ఆలయం ప్రవేశం వద్ద కోలాహలం

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు.

ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మహత్యం (వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు. అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెంటనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడా నెత్తురు కారటం మొదలయింది. భక్తుడైన కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమర్చాడు. స్వామి ప్రత్యక్షమై భక్తుడైన కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదించాడు.

ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు ఉన్నాయి. " మణికుండేశ్వరాఖ్య " అనే మందిరమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపొయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారకమంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. దేవాలయ ప్రాంతములోనే పాతాళ విఘ్నేశ్వరాలయము ఉంది. దేవాలయమునకు సమీపములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వారము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులై వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకైలాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానందైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.

ధూర్జటి శ్రీకాళహస్తీశ్వరుడు మీద శతకం వ్రాశాడు. అందులో శ్రీ కాళహస్తి స్థలపురాణం స్ఫృశిస్తూ ఏవేదంబు పఠించెలూత భుజంగంబే శాస్త్రముల్ చదివె తానేవిద్యాభ్యాసమొనర్చె కరి చెంచే మంత్రమూహించె బోధావిర్భావ విధానముల్ చదువులయ్యా కావు మీపాద సంసేవా శక్తియె కాక జంతుతతికిన్ శ్రీకాళహస్తీశ్వరా!

## చరిత్ర

### దక్షిణ గోపురం

క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దంలో తమిళ సంగం వంశానికి చెందిన నక్కీరన్ అనే తమిళ కవి రచనల్లో శ్రీకాళహస్తి క్షేత్రమును గురించి దక్షిణ కాశీగా చారిత్రక ప్రస్తావన ఉంది. ఇంకా తమిళ కవులైన సంబందర్, అప్పర్, మాణిక్యవాసగర్, సుందరమూర్తి, పట్టినత్తార్, వడలూర్ కు చెందిన శ్రీరామలింగ స్వామి మొదలగు వారు కూడా ఈ క్షేత్రమును సందర్శించారు.

ఆలయానికి ఆనుకుని ఉన్న కొండ రాళ్ళపై పల్లవుల శైలిలో చెక్కబడిన శిల్పాలను గమనించవచ్చు. తరువాత చోళులు పదకొండవ శతాబ్దంలో పల్లవులు నిర్మించిన పాత దేవాలయాన్ని మెరుగు పరచడం జరిగింది. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్దగల దక్షిణ గాలి గోపురాన్ని నిర్మించాడు. మూడవ కులోత్తుంగ చోళుడు ఇతర ఆలయాల్ని నిర్మించాడు. క్రీస్తుశకం 12వ శతాబ్దానికి చెందిన వీరనరసింహ యాదవరాయ అనే రాజు ప్రస్తుతం ఉన్న ప్రాకారాలను, నాలుగు ద్వారాలను కలిపే గోపురాలను నిర్మించాడు. క్రీస్తుశకం 1516 విజయనగర సామ్రాజ్యాధీశుడైన శ్రీకృష్ణదేవరాయల రాతిపై చెక్కించిన రచనల ఆధారంగా ఆయన వంద స్తంభాలు కలిగిన మంటపం, అన్నింటికన్నా తూర్పు పడమర దిక్కుల వైపుకు ఉన్న ఎత్తైన గాలిగోపురం నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ గోపురాన్ని 1516 వ సంవత్సరంలో గజపతులపై విజయానికి సూచనగా నిర్మించినట్లు తెలియజేస్తుంది. ఈ గోపురం 2010 మే 26 న కూలిపోయింది. పది సంవత్సరాలుగా గోపురంలో అక్కడక్కడా పగుళ్ళు కనిపిస్తున్నప్పటికీ దానికి ఆలయ అధికారులు మరమ్మత్తులు చేస్తూ వస్తున్నారు అయితే కూలిపోక ముందు కొద్ది రోజుల క్రితం సంభవించిన లైలా తుఫాను కారణంగా ఒక వైపు బాగా బీటలు వారింది. మరో రెండు రోజులకు పూర్తిగా కూలిపోయింది. ఆలయ అధికారులు ముందుగా అప్రమత్తమై ముందుగా చుట్టుపక్కల కుటుంబాలను దూరంగా తరలించడంతో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు కానీ రెండు రోజుల తర్వాత శిథిలాల క్రింద ఒక వ్యక్తి మృతదేహం లభ్యమయింది. %ళి2ఠ% ఈ కూలిపోవడానికి గల కారణాలు అన్వేషించడానికి ప్రభుత్వం సాంకేతిక నిపుణలతో కూడిన ఒక కమిటీని నియమించింది.

క్రీస్తుశకం 1529 అచ్యుతరాయలు తన పట్టాభిషేక మహోత్సవాన్ని ముందు ఇక్కడ జరుపుకొని తరువాత తన రాజధానిలో జరుపుకొన్నాడు. 1912లో దేవకోట్టైకి చెందిన నాటుకోట్టై చెట్టియార్లు తొమ్మిది లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం ద్వారా దేవాలయానికి తుదిరూపునిచ్చారు. %ళి1ఠ

## దేవాలయ చరిత్ర, ప్రత్యేకతలు


ఈ దేవాలయము యొక్క పేరు మూడు జంతువుల కలయికతో ఏర్పడినది. శ్రీ అనగా సాలీడు, కాళ అనగా పాము, హస్తి అనగా ఏనుగుల పేరుతో కాళహస్తిగా ప్రసిద్ధి చెందినది. ఇది స్వర్ణముఖి నది తీరములో ఉన్న క్షేత్రము. స్వర్ణముఖి ఇక్కడ పశ్చిమాభిముఖముగా ప్రవహించడం జరుగుతున్నది. ఈ దేవాలయములోని లింగము పంచభూత లింగములలో ఒకటైన వాయులింగము

### ఆలయ విశేషాలు

స్వామివారి రథం. మహాశివరాత్రి మరుసటి రోజు, రథోత్సవం కన్నులపండుగగా జరుగుతుంది.

### శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణం

ఈ దేవాలయం దేశంలోని అతి పెద్ద దేవాలయాలలో ఒకటి. ఆలయం లోపల అమ్మవారి సన్నిధికి సమీపంలో ఒక



ప్రదేశం నుంచి భక్తులు కొన్ని ప్రధాన గోపురాలను సందర్శించవచ్చు. ఇలాంటి సదుపాయం భారతదేశంలో కేవలం కొన్ని ఆలయాలకు మాత్రమే ఉంది. రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు ఈ ఆలయంలో విశేషంగా జరుగుతాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ తమ దోష నివృత్తి కావించుకుంటారు. ఇంకా రుద్రాభిషేకం, పాలాభిషేకం, పచ్చ కర్పూరాభిషేకం మొదలైన పూజలు కూడా జరుగుతాయి. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి అనుబంధంగా నెలకొన్న శ్రీకాళహస్తీశ్వరస్వామి సాంకేతిక కళాశాలను 1997లో స్థాపించారు.

### నాలుగు దిక్కుల దేవుళ్ళు

గుడి గర్భాలయంలోని శ్రీకాళహస్తీశ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయకుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణామూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులై ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ గణపతి ఉత్తరాభిముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు) గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృథ్వీలింగము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలింగము, అరుణాచలంలో తేజోలింగము, చిదంబరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వరూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటాయని చెబుతారు.

### గోపురాలు

ఆలయానికి నాలుగు దిక్కులా నాలుగు గోపురాలు, 120 అడుగుల ఎత్తుగల రాజగోపురం (కృష్ణదేరాయలు కట్టించినది) ఉన్నాయి. స్వామి గ్రామోత్సవం ఈ గోపురంనుండే మొదలవుతుంది. ఆలయానికి చేరుకోవడానికి ముందుగా "తేరు వీధి"కి ఎదురుగా ఉన్న భిక్షాల గోపురంనుండి వస్తాడు. జంగమరూపుడైన శివుని సేవించి తరించిన దేవదాసి "బిచ్చాలు" దీనిని కట్టించిందట. ఈ గోపుర నిర్మాణం యాదవ నరసింహరాయల కాలంలో జరిగిందని అంటున్నారు. తూర్ప గోపురాన్ని "బాల జ్ఞానాంబి గోపురం" అని, ఉత్తరం గోపురాన్ని "శివయ్య గోపురం" అని, పశ్చిమ దిక్కు గోపురాన్ని "తిరుమంజన గోపురం" అని అంటారు. తిరుమంజన గోపురానికి కుడివైపున "సూర్య పుష్కరిణి", ఎడమవైపున "చంద్ర పుష్కరిణి" ఉన్నాయి. స్వామి అభిషేకానికి, వంటకు నీటిని సూర్యపుష్కరిణి నుండి తీసుకెళతారు. ఈ గోపురంనుండి సువర్ణముఖి నదికి వెళ్ళవచ్చును. దక్షిణం గోపురంనుండి భక్త కన్నప్ప గుడికి, బ్రహ్మ గుడికి వెళ్ళవచ్చును.

### ఇతర శివలింగాలు, పరివార దేవతలు

ఇక్కడ అనేక శివలింగాలు మహర్షులు లేదా దేవతలచే ప్రతిష్ఠింపబడినవిగా భావిస్తారు. భృగు మహర్షి - అర్ధ నారీశ్వర లింగముబీ అగస్త్యుడు - నీలకంఠేశ్వర లింగముబీ ఆత్రేయుడు - మణి కంఠేశ్వర లింగముబీ ఇంకా వ్యాసుడు, మార్కండేయుడు (మృత్యంజయేశ్వర లింగము), రాముడు, పరశురాముడు, ఇంద్రాది దేవతలు, సప్తర్షులు, యమధర్మరాజు, చిత్రగుప్తుడు, ధర్మరాజు ప్రతిష్ఠించినవనే లింగాలున్నాయి. వర్షాల కోసం మృత్యుంజయేశ్వరునికి సహస్రలింగాభిషేకం చేస్తారు. కాశీ విశ్వేశ్వరుడు కూడా మూర్తి స్వరూపుడై యున్నాడు.

ఇక్కడ క్షేత్ర పాలకుడు కాలభైరవుడు. వివిధ గణపతి మూర్తులు, సుబ్రహ్మణ్య స్వామి, సూర్య, శని గ్రహ మూర్తులు ఉన్నారు. వేంకటేశ్వర స్వామి, వరదరాజ స్వామి, వీరరాఘవ స్వామి మూర్తులు ఉన్నారు. నిలువెత్తు కన్నప్ప విగ్రహం ఉంది. శంకరాచార్యుల స్ఫటిక లింగము, 64 నాయనార్ల లోహ విగ్రహాలున్నాయి.

### మంటపములు

ఆలయంలో శిల్పకళతో శోభించే స్తంభాలు, మంటపాలు ప్రత్యేకంగా చూపరులను ఆకర్షిస్తాయి. ఇంకా అనేక వర్ణ చిత్రాలు కూడా ఉన్నాయి. నగరేశ్వర మంటపము, గుర్రపుసాని మంటపము, నూరుకాళ్ళ మంటపము (రాయల మంటపము), పదునారు కాళ్ళ మంటపము, కోట మంటపము వాటిలో కొన్ని. నూరుకాళ్ళ మంటపం చక్కని శిల్పాలకు నిలయం. పదహారు కాళ్ళ మంటపంలో 1529లో అచ్యుత దేవరాయలు (కృష్ణదేవరాయలు సోదరుడు) పట్టాభిషేకం జరిగింది. అమ్మవారి ఆలయం ఎదురుగా అష్టోత్తర లింగ ముఖద్వారం పైకప్పులో చక్కని చిత్రాలున్నాయి.

### రాహు కేతు క్షేత్రము

ఇది రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గరైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచముఖ నాగలింగేశ్వరునిగా దర్శనమిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మదేవుడు కూడా అర్చించాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి "రాహు కేతు క్షేత్రము" అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు. స్వామి కవచము నవగ్రహ కవచమునకు అలంకారములు చేస్తారు.

### దక్షిణామూర్తి

దక్షిణాభిముఖంగా ఉన్న ఆలయ ప్రవేశ ద్వారంనుండి లోనికి ప్రవేశించగానే ఉత్తరముఖంగా కొలువైయున్న దక్షిణామూర్తిని దర్శించవచ్చును. దక్షిణామూర్తి పూజలందుకొనడం కారణంగా ఇది జ్ఞాన ప్రధానమైన క్షేత్రం అయ్యింది. ఈ విధమైన దక్షిణామూర్తి విగ్రహం వేరెక్కడా కనుపించదు. ఇక్కడ వైదిక సంప్రదాయానికి ప్రముఖస్థానం ఉంది.

### సేవలు

### శ్రీకాళహస్తి రాజగోపురం

ఆలయంలో జరిగే కొన్ని సేవలు - కర్పూర హారతి, అష్టోత్తర అర్చన, సహస్ర నామార్చన, త్రిశతి అర్చన, పాలాభిషేకము, పచ్చ కర్పూరాభిషేకము, కాశీ గంగాభిషేకము, రుద్రాభిషేకము, నిత్యదిట్ట అభిషేకము, శ్రీ శనేశ్వరస్వామి అభిషేకము, శుక్రవారం అమ్మవారి ఊంజలి సేవ, వివాహ కట్నం, పంచామృతాభిషేకము, అఖండ దీపారాధన కట్నం, నిత్యోత్సవం (ఉదయం), ప్రదోష నంది సేవ, ఏకాంత సేవ, వాహన పూజ, సుప్రభాత సేవ, శని నివారణ జ్యోతిదీప కట్నం, తళిగ కట్నం, సర్పదోష (రాహు కేతు) పూజ, పౌర్ణమినాడు ఊంజల్ సేవ, నంది సేవ, పెద్ద వెండి సింహ వాహనము

### తీర్థాలు

ఆలయం పరిసరాలలో 36 తీర్థాలున్నాయట. సహస్ర లింగాల తీర్థము, హరిహర తీర్థము, భరద్వాజ తీర్థము, మార్కండేయ తీర్థము, మూక తీర్థము, సూర్య చంద్ర పుష్కరిణులు వాటిలో ముఖ్యమైనవి. దేవాలయంలోని "పాతాళ గంగ" లేదా "మూక తీర్థము"లోని తీర్థాన్ని సేవిస్తే నత్తి, మూగ లోపాలు పోయి వాక్చాతుర్యం కలుగుతుందటారు.

### ఇతర విశేషాలు

ధర్మ కర్తల మండలి పరిపాలనలో, దేవాదాయ శాఖ అధ్వర్యంలోఆలయ నిర్వహణ జరుగుతుంది. యాత్రికుల కొరకు శ్రీకాళహస్తీశ్వరస్వామి వసతి గృహం, జ్ఞానప్రసూనాంబ వసతి గృహం, బాలజ్ఞానాంబ సత్రము, శంకరముని వసతిగృహము, త్రినేత్రనటరాజ వసతిగృహము, తిరుమల తిరుపతి దేవస్థానం వసతిగృహము ఉన్నాయి. పట్టణంలో ప్రైవేటు వసతిగృహాలున్నాయి. (2007 నాటికి) దేవస్థానానికి ఆదాయం సుమారు 7 కోట్ల రూపాయలు ఉంది. శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారి నిత్యాన్నదాన పథకం ద్వారా భక్తులందరికీ ఉచిత భోజన సదుపాయం కలిగించే ప్రయత్నం జరుగుతున్నది.

### పండుగలు

పండుగల విషయానికొస్తే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వారం రోజులపాటు అంగరంగ వైభోగంగా జరుగుతాయి. ఈ రోజులలో ఆలయం లోపలనే కాకుండా నాలుగు ప్రధాన వీధులైన నెహ్రూ వీధి, కుంకాల వీధి, తేరు వీధి, నగరి వీధులు జనంతో కిటకిటలాడుతుంటాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకల నుంచి కూడా విశేష సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవం ప్రధానమైన మూడు రోజులు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను కూడా నిర్వహిస్తుంది. అన్నింటి కన్నా ఎక్కువగా మహాశివరాత్రి రోజున సుమారు లక్షకు పైగా భక్తులు స్వామి దర్శనార్థం విచ్చేస్తారు. ఈ రద్దీని తట్టుకోవడానికి ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. శివుడు కళాప్రియుడు కాబట్టి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన గాయకులు, హరికథకులు, నాట్య కళాకారులు, నర్తకీమణులు, భజన కళాకారులు, మిమిక్రీ కళాకారులు, సంగీత వాయిద్య కారులు, భక్తులను తమ కౌశలంతో రంజింప జేస్తారు.

ఇక్కడికి విచ్చేసిన సినీ కళాకారుల్లో సినీ సంగీత దర్శకుడు మణిశర్మ, నటి, భరత నాట్య కళాకారిణి శోభన, నేపథ్య గాయకులు ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం, మొదలైనవారు ముఖ్యులు. మహాశివరాత్రి పర్వదినాన జరిగే నందిపై ఊరేగింపు కన్నుల పండుగగా ఉంటుంది. నంది వాహనమెక్కి ఊరేగు శివుని ముందు అనేక జానపద కళా బృందాలు ప్రదర్శించే కళలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటాయి. మహాశివరాత్రి తరువాతి రోజు జరిగే రథ యాత్రలో కూడా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొంటారు. ఇంకా నారద పుష్కరిణిలో జరిగే తెప్పోత్సవం కూడా ఉత్సవాల్లో ప్రధాన వేడుక. అందంగా అలంకరించిన తెప్పలపై స్వామి వారిని, అమ్మవారిని కోనేటిలో విహారం చేయిస్తారు. పట్టణం నడిబొడ్డులోగల పెళ్ళి మంటపంలో జరిగే కళ్యాణోత్సవంలో వేలాది భక్తులు పాల్గొంటారు. పెద్ద ఖర్చులు భరించి పెళ్ళి చేసుకోలేని పేదలు స్వామి, అమ్మవారి కళ్యాణంతో పాటుగా పెళ్ళి చేసుకోవడం ఇక్కడ తరతరాలుగా ఇక్కడ వస్తున్న ఆనవాయితీ.

ఇంకా ఆలయానికి సమీపంలో ఉన్న దుర్గాంబ కొండపై వెలసిన కనక దుర్గమ్మ అమ్మవారికి ఏటా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతారు. ఈ తొమ్మిది రోజులపాటు కూడా భక్తులు విశేషంగా అమ్మవారిని దర్శించుకుంటారు. ఇంతకు మునుపు చిన్నదిగా ఉన్న ఆలయాన్ని 2006లో విస్తరించడం జరిగింది. మరి కొంత దూరంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి కొండపై కూడా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి.

ధర్మరాజుల స్వామి తిరునాళ్ళు కూడా ఐదు రోజులపాటు విశేషంగా జరుగుతాయి. ద్రౌపదీ అమ్మవారు ఇక్కడి ప్రత్యేక ఆకర్షణ. ఈ ఉత్సవాల సమయంలో ప్రతిరోజు భారత పారాయణం జరుగుతుంది. విరాటపర్వం చదివిన రోజున పట్టణంలో కచ్చితంగా వర్షం కురవడం ప్రజలు విశేషంగా చెప్పుకుంటారు. ఉత్సవాలలో ప్రధాన భాగంగా ఐదవరోజున సుమారు 2000 మంది భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేస్తారు.


ఇంకా ప్రతీ సంవత్సరం డిసెంబరు నెలలో జరిగే ఏడు గంగల జాతర కూడా చెప్పుకోదగ్గ ఉత్సవమే. ఈ ఉత్సవాలలో భాగంగా పట్టణం లోని ఏడు వీధులలో ఏడు రూపాలలో ఏర్పాటు చేసిన గంగమ్మలను ప్రతిష్ఠిస్తారు. ముత్యాలమ్మ గుడి వీధిలో గల గంగమ్మ దేవాలయం నుంచి ఈ ఏడు విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరి ఆయా వీధులలో ప్రతిష్ఠిస్తారు. ఆ గంగమ్మ విగ్రహాలు జీవం ఉట్టి పడేలా తయారు చేయడం ఆ కళాకారుల నైపుణ్యానికి నిదర్శనం.

### పాతాళ గణపతి ఆలయము

ఈ ఆలయమునకు ప్రవేశద్వారము వైపున పాతాళ గణపతి ఆలయము ఉంది. ఇందులోనికి ప్రవేశము ఒకసారికి ఒకరికి మాత్రమే ఉంది. మెట్లద్వారాలోనికి వెళ్లేందుకు సన్నని సందు వంటి మార్గము లోనికి ఉంది. దాదపు 20 అడుగుల లోతు వరకు ప్రయాణించిన పిదప గణపతి విగ్రహం ఉంది. ఈ స్వామి కోర్కెలు తీర్చేవాడని ప్రసిద్ధి.

చట్టం సాహితీ లోకం 95814 19999

# స్త్రీ లేని జన్మ.. గుండె లేని దేహం



-అమ్మ, కనుబొమ్మ, మొదటి రెమ్మ, కావలి.

స్పృష్టి లో నీవే కీలకం, -ఇంట్లో మేస్త్రీ, రక్త సంరక్షణకు, విశ్వాసానికి, నమ్మకానికి , ప్రేరణకు, నైతికతకు, దిక్సూచి, స్త్రీ ఇంట్లో మూలకారకం, -అమ్మ నీతిచంద్రిక,కనురెప్ప, ప్రతిస్పృష్టిలో కీలకపాత్ర
-వంటగదిలోనేకాదు ఏకస్వామ్యం, హృదయం, మదిలో భాగస్వామ్యం,
-పిల్లల్ని దేశభక్తులుగా, దైవ సంపన్నులుగా, సంపదగా పేద వారిని మార్చగలదు,ఆపదలో కుటుంబాన్ని రక్షింపగలదు,
-లింగభేదంలో ఉండకూడదు విచక్షణ, సంతాన అభివృద్ధికి రక్షణ. కొత్త అమ్మాయి, కోడలు కోసం వీక్షణ,
-గృహహింసకు వ్యతిరేకి,అవమానాలు కు,అమానుషాలకు ఆదిశక్తి గా మారగలదు,ఆమె సబల
-బాల్య వివాహాలు, ఆటవిక సంస్కృతికి చీపురుకట్ట, ఆనకట్ట.
పాల సముద్రం నీ మనసు..
మానసిక, భౌతిక ఎదుగుదలకు,మనోవికాసం పెరుగుదలకు, సంకుచిత భావాలుకు దూరంగా ఉండే మా కోడలు, అమ్మాయి గానే.. పిలుస్తాం..
-భరించగలదు కుటుంబ భారం, కుటుంబ దండకు దారం, మెడలో లేకపోయినా హారం..ఆమెను దూషిస్తే నేరం, తీర్చ గలదు కుటుంబ బాధ్యత..
-నీది అంతం కాదు ప్రారంభం,శ్రుతి,లయలో,గళం, బృంద గానం,నృత్యం గళం,గాలం,మేళవింపు వాస్తవాలకు దర్పణం,
-బాల్య, భ్రూణ పరువు,ప్రేమహత్యలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్,అత్యాచారాలు పై ఉక్కుపాదం.. ఫెమినిజం మాకు అండ..
పురుషాధిక్య -సమాజంలో స్త్రీలు వంటింటికి,అంగడిబొమ్మలా,క్లబ్, పబ్ ల్లో నర్తకి పాత్రకు పరిమితి కారాదు..
-స్త్రీ లేని సమాజం గుండె లేని దేహం, లేహ్యం లేని వ్యూహం..

చందు ఆంజనేయులు, విశ్రాంత ప్రాచార్యులు..
సామాజికసేవకులు,
విశ్లేషకులు..

చట్టం సాహితీ లోకం 95814 19999

# కాలం



కాలం చిత్ర విచిత్రమైన మాయాజాలం
ఎవరిని ఎప్పుడు కలుపుతుందో
ఎవరిని ఎప్పుడు విడదీస్తుందో కాలానికే తెలుసు
ఎప్పుడు కావొద్దు అలుసు
ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థాయికి చేర్చిన
ఉన్నత స్థానం నుంచి
పాతాళానికి పడిన
కాలం మహిమ
అంతా మాయ
పుట్టిన వాడికి మరణం తప్పదు
మరణించిన వాడికి
జననం తప్పదు
అనేదే గీత సారాంశం
కుల మత వర్గ వర్ణ భాష ప్రాంత బేధాలు
మానవుడి సృష్టి
మనుషులు అంతా సమానం అనేదే స్పష్టం
కాలాన్ని నిందించిన
కాలాన్ని సద్వినియోగం చేసుకున్న
కాలాన్ని మెచ్చుకున్న
కాలం ఆగదు
తన పని తాను చేసుకుంటూ పోతుంది

డాక్టర్.ఎస్.విజయ భాస్కర్,
అధ్యక్షులు,
హైదరాబాద్ ఓల్డ్ సిటీ రైటర్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (హౌకా),
సైదాబాద్,
హైద్రాబాద్.

చట్టం సాహితీ లోకం 95814 19999

# భగవద్గీత

## మొదటి అధ్యాయం

## కురుక్షేత్ర రణరంగమున సైనిక పరిశీలన

భగవంతుడే జగద్గురువు గామారి
ఉపదేశించిన శ్రీభగవద్గీత
ప్రధమాధ్యాయం
అర్జునుడు విషాద యోగంతో ప్రారంభం...

ధృతరాష్ట్ర ఉవాచ:-
ధర్మ క్షేత్రమైన కురుక్షేత్రం లో
కౌరవ పాండవ సేనలు ఏమి చేయుచున్నారని అడిగే

సంజయ్ ఉవాచ:-
దుర్యోధనుడు పాండవసేన ను చూసి
భీతి చెంది ఆచార్యులతో
ధృష్టద్యుమ్నుడి ఆధ్వర్యంలో
పాండవ సేన బలమెంతో పెరిగె నని

దుర్యోధనుడి మదిలోని భీతిని గమనించి
భీష్ముడు "హుర్రే" అను గర్జన చేసి శంఖము పూరించె
కౌరవ సేన వీరులందరూ వారి శంఖాలు పూరించె
శంఖ ధ్వనులు క్రమశిక్షణ లేని గోలవలే తోచే

పాండుసేనలో శ్వేత రథమందు
శ్రీకృష్ణ "పాంచజన్యము"ను పూరించగ
అర్జునుడు "దేవదత్తము" ను పూరించగ
వీరులనేకులు క్రమశిక్షణతో వారి "శంఖాలు"పూరించెను

శ్రీకృష్ణుని జూసి అర్జునుడు పలికే
యుద్ధరంగంలో ఎవరెవరు వున్నారో
నేను చూడవలయుననే, అర్జునుడి మాటలు విని
కదనరంగ మధ్యభాగాన రథం నిలిపే అచ్యుతానందడు

యుద్ధరంగంలోని అన్నదమ్ములు
తాతలు,ముత్తాతలల ను గాంచ
భోరున విలపించ కాయం కంపించె
గాండీవం చేజారి విలపించెను అసక్తుడైన అర్జునుడు


మాధవుడు తో ఇలా పలికే
బంధుమిత్రులు, ఆలు పిల్లలు ,
లేని సామ్రాజ్యం తనకు వలదని
తాను విజయాశక్తుడని పలికే పార్థుడు...

సంజయ ఉవాచ:-
ధర్మ స్థాపకుడు శ్రీకృష్ణుడు ముందు,
క్షత్రియ ధర్మమును విడిచి అర్జునుడు
జాలి,దయతో నిండిన దయార్ద్ర హృదయంతో
మాట్లాడుతూనే అర్జునుడు కూలబడిపోయాడని..

దృతరాష్ట్రుడు తో
సంజయుడు పలికే
ఇద మొదటి అధ్యాయం సమాప్తం.
ఇద పఠనం పుణ్య ప్రాప్తిరస్తు....

(ఇంకా వుంది....మరల వచ్చేవారం)

రచన:-
భగవాను శ్రీ కృష్ణ ఆనతితో వేనాప వేంకట నారాయణ పరిమి
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533.





చట్టం సాహితీ లోకం 95814 19999

# గడియారం



మా తాత గడియారం
ఇంగ్లాండు సుందరి.
ఓడలో ఇండియా కొచ్చింది
మా నట్టింట కొలువైంది.

నిమిషానికో మారు కదిలి
మమ్మల్ని ప్రశాంతంగా నడిపించేది.
తనూ తాపీగా, మెల్లగా కదిలేది
తాత కాలపు ' కాలం ' లా.

మా నాన్న మోజు పడి తెచ్చిన
జర్మనీ గడియారం సోకుల సుందరి.
మహా టక్కులాడి.
హాలులో గంభీరంగా వేలాడేది.

' టిక్కు టిక్కు ' మంటూ..
సెకనుకో మారు, వేగంగా కదులుతూ
అందరినీ కంగారు పెట్టేది.
ఇంట్లో అందరినీ పరుగులు పెట్టించేది.

నేను ఇష్ట పడి తెచ్చిన
' చైనా '..గడియారం
క్షణ క్షణం డిజిటల్ రూపంలో
డేంజర్ అంకెలతో..మెరిసేది.

ఇంటిల్లు పాదినీ.. తలో దిక్కు
తరుముతోంది..గుండె దడ పుట్టిస్తోంది
' దంగు దంగు ' మంటూ శబ్దం చేస్తూ..
కాలంతో బాటు, అందర్నీ తరుముతోంది.

విజయకుమార్ గడియా

చట్టం సాహితీ లోకం 95814 19999



# గాలిపటం (గేయం)

రంగు రంగుల గాలిపటం
ఆకశంలోకి ఎగిరింది
దారపు సాయం తీసుకుంది
మేఘాల చెంతకు చేరింది

//రంగు రంగుల గాలిపటం//

గాలిలో ఊగుతూ సాగింది
చుక్కల అంచుకు చేరింది
పిల్లల చేతిలో చిక్కింది
వింతగా నాట్యం చేసింది

//రంగు రంగుల గాలిపటం//

?గాలికి ఎదురుగ నిలిచింది
వయ్యారంగా ఎగిరింది
నింగి అంచున నిలబడి
నేలను చూసి నవ్వింది

//రంగు రంగుల గాలిపటం//

చుట్టూ పక్కల గాలిపటాలతో
కయ్యానికి కాలు దువ్వింది
కట్టిన దారం తెగింది
కొమ్మల చాటున దాక్కుంది


//రంగు రంగుల గాలిపటం//

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా




చట్టం సాహితీ లోకం 95814 19999

# ప్రకృతి గీసిన చిత్రం



ప్రకృతిలో ఎన్నెన్నో వింతలు
కెంజాయి వర్ణంలో అరుణోదయం
ప్రాగ్దిశలో క్రమశిక్షణతో చిమ్ముతున్నాడు వెలుగులు
బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని ఉదర పోషణ కోసం బయలుదేరాయి పక్షులు
జుంటి తేనె కోసం పువ్వు పువ్వునా తిరుగుతున్నాయి తుమ్మెదలు
మేఘావృతమైన ఆకాశం వంక చూసి అరుస్తున్న మయూరాలు
పుడమి తల్లి కౌగిలిలో ఎన్నో వింతలు విశేషాలు
చూపరుల దృష్టిని మరల్చకుండా
చేసేటి ప్రకృతి అందాలు
పువ్వు పువ్వున తిరిగి మకరందాన్ని గ్రోలుతున్న భ్రమరాలు
రెక్కలు ఆడిస్తూ రంగు రంగుల సీతాకోకచిలుకలు
పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లు
ఎలా అల్లుతాయో గూళ్ళు బంగారు పిచ్చుకలు
ఏ శిక్షణా కేంద్రంలో నేర్చాయో ఇన్ని అల్లికలు
సృష్టిలో ఎన్నెన్నో విచిత్రాలు చూస్తాయి మన నేత్రాలు
నమ్మశక్యంగాని ఎన్నో విషయాలు
నేటి సాంకేతికత ఉచ్చులో పడి
మరణిస్తున్న ఎన్నో జీవాలు
మనిషి స్వార్థానికి బలవుతూ ఎక్కడా కనిపించని లేళ్లు జింకలు
అభివృద్ధి అంటూ నాశనం పట్టిస్తున్నాడు అడువులు
తన గొయ్యి తానే తవ్వుకుంటూ
చిందిస్తున్నాడు విషపు నవ్వులు
పీలుస్తున్నాడు విషవాయువులు

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999

# అతని యానం



అతడు రెక్కలు కట్టుకున్న కలలతో
రయ్యిరయ్యినా రేగిపోతూ---
అవధులన్నీ అడ్డుగోడలై నిలిచినా
ఆకాశాన్నే తన అడుగుజాడగా మలుచుకుంటూ॥

అతడు కోయిల కంఠం అలవోకగా ఆవహించుకొని
కలతల్ని కరిగిస్తూ పాడుతూ---
బంధనాలు విరిచేస్తూ
స్వరాన్నే స్వరాజ్యంగా మార్మోగిస్తూ॥

అతడు మబ్బుల మోముపై
మృదువైన స్పర్శగా తేలుతూ---
బరువైన బాధల్ని వదిలేస్తూ
తేలికైన తత్వంగా మారిపోతూ॥


అతడు జాబిలి ఒడిలోకి చేరి
జీవితాన్ని జ్యోత్స్నగా నింపుకుంటూ---
చీకట్ల చరిత్రను చెరిపేస్తూ
వెలుగే తన వసంతమని పలుకుతూ॥

అతడు వెన్నెల వీధుల్లో విహరిస్తూ
విన్నుకే వెన్నుదన్నుగా నిలుస్తూ---
నిశీధి నిశ్శబ్దాన్ని చెదరగొట్టుతూ
నిజాల్ని నూతన పుటలకెక్కిస్తూ॥

అతడు నక్షత్రాల్ని ఏరుకుంటూ
నవ్వుల్ని నిండుగా చల్లుతూ---
అనంతాకాశంలో ఆశల అక్షరాలు చల్లుతూ
అమృత క్షణాలను ఆవిష్కరిస్తూ॥

అతడు కవితల గర్భంలో
కాలాన్ని కరిగిస్తూ కూరుస్తూ---
స్వేచ్ఛే తన శ్వాసగా మిగిల్చుకొంటూ
సృష్టినే తన సొంతంగా చేసుకుంటూ॥
---
స్వేచ్ఛకోసం అతని ప్రయాణం...
ఒక కల కాదు, కలల కలబోత కాదు---
అది అతని జీవితం ...
అది అతని మనసు మోక్షం!

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం.



చట్టం సాహితీ లోకం 95814 19999

# కర్కోటకుడు

కన్నవారి కన్నీరు ఆరకముందే ఆస్తి పత్రాలు తడిమే ప్రతి కసాయికి అంకితం

నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి
మృత్యువుతో పెనుగులాడుతుంటే చూడని కసాయి కొడుకు.

కొన ఊపిరితో కొడుకు మొఖం చూడాలని తల్లడిల్లిన తల్లి,
ఆ తల్లి కలవరముతో కన్నుమూస్తే ---
పాడె మోయని వాడు, కాటికి రానివాడు,
గుంతలో అమ్మ శవంపై పిడికెడు మట్టి వేయని వాడు.

కన్నతల్లి కళేబరాన్ని చూడకుండా ఊరు వదిలినవాడు,
కర్మక్రియలకు కాలు కదపనివాడు,
పేగుబంధం తీర్చుకోలేని దౌర్భాగ్యుడు.

తలకొరివి పెట్టని చేతులు
అమాయకులైన పెద్దలను యమార్చి ఆస్తుల్లో అన్యాయం,
కుతంత్రాలతో పెద్ద వాటా మింగడం వాడి నైపుణ్యం.

కోట్ల ఆస్తులు, నెలకు లక్షల ఆదాయం
కాసులన్నీ దర్జాగా అనుభవిస్తూ
అహం అనే సింహాసనం మీద కూర్చుని
చుట్టాల మీద, ఊరి మీద తప్పుడు కేసులు వేసేవాడు.
ఆస్తి పంచలేదని తల్లిదండ్రులను, తోబుట్టువులను
కోర్టు గుమ్మానికి ఈడ్చినవాడు.

తోడబుట్టిన బంధాన్ని బజారుకు ఈడ్చినవాడు.
వితంతు, ఒంటరి అక్క కొత్తగా ఇల్లు కట్టుకోవడం
జీర్ణించుకోలేక బుల్డోజర్‌తో కూల్చివేసినవాడు.

అమ్మ శవమై పడి ఉంటే
వాడు ఆస్తి వివాదంపై పోలీస్ కేసులు పెడతాడు.
పిండం పెట్టని నోరు ప్లీడరు ముందు అబద్ధాలు వల్లిస్తుంది.

అమ్మ గుండె పగిలిన శబ్దం వాడికి కోర్టు గంట అవుతుంది.

కన్నతల్లి రూపంలో కనిపించే దేవతను నడిబజార్లో కొట్టేవాడు,
బతికుండగానే మాటలతో మనసును చీల్చినవాడు.
పాలు ఇచ్చి పెంచిన రొమ్ముపైనే చేయి చేసుకున్నవాడు ---
వాడి చేయి కాలనాగు పడగ.

"అమ్మ" అని పిలిచే అర్హత లేని నోటితో
జుగుప్సకరమైన బూతులు తిట్టినవాడు.

వాడి పేరు చెప్పడానికి అక్షరాలు కూడా అసహ్యించుకుంటాయి,
వాడి మొహం చూడటానికి అద్దం కూడా పగిలిపోతుంది,
వాడు నడిచిన నేల కూడా నెత్తురోడుతుంది.

వాడు కొడుకు కాదు --- కాలకూట విషం.
వాడు మనిషి కాదు --- మట్టిలో పాతిపెట్టాల్సిన మాలిన్యం.
వాడిని కన్నందుకు ఆ తల్లి కడుపు తీపి కూడా కసికిళ్ళై కుమిలిపోతుంది.

అలాంటి వాడికి ఆస్తులు ఎందుకు?
పీనుగ మీద పేనుకు రాజ్యం ఇచ్చినట్టే!

-- ఆనగల్లు మునిరత్నం
శాక్యముని ఫౌండేషన్, వ్యవస్థాపకులు
పూతలపట్టు, చిత్తూరు
9963288544



95814 19999
చట్టం సాహితీ లోకం

## ఇద్దరికీ ఒకటేన్యాయం కావాలి



రాజకీయ నాయకుల కు
ఓ న్యాయం
నిరుద్యోగులకు ఓన్యాయమా

మీరు ముసలి వాళ్ళయినా
ఎన్నికలలో పోటీ చేయవచ్చు

మీరు చచ్చేంత వరకు
పదవులలో ఉండవచ్చునా

కానీ నిరుద్యోగులకు మాత్రం
వయో పరిమితి నా
ఇది ఎంతవరకు న్యాయం

ఉన్నత చదువులు చదివి
ఉద్యోగాలు లేక రాక
బాధపడుతుంటే వాళ్లకు

వయో పరిమితి అంటూ
ఉద్యోగాలు ఇవ్వరా

వాళ్లుచదువుకున్న చదువులు
ఏమి అవ్వాలో చెప్పండి

మీరు ముసలి వాళ్ళయినా
నడవలేని స్థితిలో ఉన్నా
మీకు పదవులు కావాలా

30 35 సంవత్సరాలు కష్టించి
పనిచేసిన ఉద్యోగులకు
పెన్షన్లు ఇవ్వరా చెప్పండి

నీకైతే ఎన్నిసార్లు గెలిస్తే
అన్ని పెన్షన్లు ఇవ్వాలా
ఇదెక్కడిన్యాయం చెప్పండి

మీకు ఓ న్యాయం నిరుద్యోగులకు
ఓన్యాయమా

ఇదిసమంజసమా న్యాయమా
మేధావులారా ఆలోచించండి

నిరుద్యోగులకు వయోపరిమితి పెట్టవద్దు

అలా మీరు పెట్టదలుచుకుంటే
రాజకీయ నాయకులకు కూడా పరిమితి
పెట్టండి

ఇప్పటికైనా అవకాశవాదపు
చట్టాలను మార్చండి

న్యాయం ఎవరికైనా ఒక్కటే
మేధావులారా ఆలోచించండి
......................................

రచన సాపా టి ప్రభాకర్
తెలుగు తేజం సాహితీ రత్న
నంది అవార్డుల
...................................

**న్యాయం ఎవరికైనా ఒక్కటే**
**మేధావులారా ఆలోచించండి**
-------

# ఎట్టకేలకు కోల్‌కతా బోణీ: రాజస్థాన్‌పై కోల్‌కతా ఘనవిజయం

వరుస పరాజయాలతో సతమతమవుతున్న కోల్‌కతా నైట్ రైడర్స్ ఎట్టకేలకు గెలుపు బాట పట్టింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో 4 వికెట్ల తేడాతో విజయం సాధించి, ఈ సీజన్‌లో తన మొదటి పాయింట్లను ఖాతాలో వేసుకుంది.

డకౌట్లతో షాక్.. కుప్పకూలిన బ్యాటింగ్

రాజస్థాన్ నిర్దేశించిన 156 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్‌కు ఆరంభంలోనే చుక్కలు కనిపించాయి.ఓపెనర్ టిమ్ సైఫర్ట్ ఎదుర్కొన్న తొలి బంతికే క్లీన్ బౌల్డ్ అవ్వగా, అజింక్య రహానే రెండు బంతులు ఆడి డకౌట్‌గా వెనుదిరిగాడు.ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలింగ్‌కు అనుకూలించడంతో రాజస్థాన్ బౌలర్లు విజృంభించారు. దీంతో కేకేఆర్ మిడిలార్డర్ కూడా తడబడటంతో మ్యాచ్ మళ్ళీ చేజారిపోతుందేమో అని అభిమానులు ఆందోళన చెందారు. నిరాశలో ఉన్న కేకేఆర్ ఫ్యాన్స్‌కు రింకూ సింగ్ మరోసారి ఆశాకిరణంలా కనిపించాడు.34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 53 పరుగులులి చేసిన రింకూ సింగ్ అజేయంగా



నిలిచి జట్టును గెలిపించాడు.చివర్లో అనుకుల్ రాయ్ (16 బంతుల్లో 29లి) మెరుపులు మెరిపించడంతో కేకేఆర్ 19.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. వీరిద్దరూ కలిసి ఏడో వికెట్‌కు అజేయంగా 76 పరుగులు జోడించి మ్యాచ్‌ను మలుపు తిప్పారు.

**రాజస్థాన్ బ్యాటింగ్ హైలైట్స్**

అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 155/9 పరుగులకే పరిమితమైంది.28 బంతుల్లో 46 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.కేకేఆర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లలో కేవలం 14 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీసి రాజస్థాన్ వెన్ను విరిచాడు. సునీల్ నరైన్ 2 వికెట్లు తీసి సహకరించాడు.రోవ్‌మన్ పావెల్ 20 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 23, రమణదీప్ సింగ్ 13 బంతుల్లో ఒక ఫోర్‌తో 10 పరుగులు చేసి అవుటయ్యారు.

**అనుకుల్ రాయ్ 16 బంతుల్లో 29 పరుగులు**

దాంతో 85 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో రింకూ సింగ్ -- అనుకుల్ రాయ్ కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ ఇద్దరూ కలిసి మరో వికెట్ పడకుండా 37 బంతుల్లో 76 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రింకూ సింగ్ 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేయగా, అనుకుల్ రాయ్ 16 బంతుల్లో 29 పరుగులు చేశాడు. దాంతో కేకేఆర్ 19.4 ఓవర్లలో విజయం సాధించింది.

# అభిషేక్ శర్మ విశ్వరూపం..



ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న 27 మ్యాచ్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ కేవలం 15 బంతుల్లోనే అద్భుతమైన అర్ధ శతకం సాధించి, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇందులో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉన్నాయి. సొంతగడ్డపై హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లకు అభిషేక్ శర్మ చుక్కలు చూపించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఎడాపెడా బౌండరీలు, భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఏ బౌలర్ వేసినా బంతిని మైదానం వెలుపలికి పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలో కేవలం 15 బంతుల్లోనే తన అర్ధ శతకాన్ని పూర్తి చేసి అందరినీ విస్మయానికి గురిచేశాడు. అతని విధ్వంసకర ఇన్నింగ్స్ తో పవర్ ప్లే లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. బంతిని ఎదుర్కొన్న ప్రతిసారీ ఎంతో ఆత్మవిశ్వాసంతో కనిపించిన ఈ యువ ఎడమచేతి వాటం బ్యాటర్.. మైదానం నలుమూలలా అద్భుతమైన షాట్లు ఆడాడు.చెన్నై సూపర్ కింగ్స్ ఎంత పకడ్బందీ ప్రణాళికలతో బరిలోకి దిగినా, అభిషేక్ తుఫాను ముందు ఆ వ్యూహాలేవీ పనిచేయలేదు. స్పిన్నర్లు, పేసర్లు అనే తేడా లేకుండా అందరినీ దారుణంగా శిక్షించాడు. బంతి పడటమే ఆలస్యం అన్నట్లుగా కళ్లు చెదిరే కట్ షాట్లు, కవర్ డ్రైవ్ లు, భారీ సిక్సర్లతో మైదానాన్ని హోరెత్తించాడు. అతని బ్యాటింగ్ దాటికి ఫీల్డింగ్ ఎక్కడ పెట్టాలో అర్థం కాక చెన్నై నాయకత్వం తలపట్టుకుంది. ప్రతి బంతినీ బౌండరీ లైన్ దాటించాలనే కసితో ఆడిన అభిషేక్, క్రీడాభిమానులకు అసలు సిసలైన టీట్వంటీ వినోదాన్ని పంచాడు. ఒక దశలో ప్రత్యర్థి బౌలర్లు బంతిని వేయడానికి సైతం భయపడేలా అతని ఆధిపత్యం కొనసాగింది. 15 బంతుల్లోనే యాభై పరుగుల మార్కును అందుకోవడం ద్వారా ఐపీఎల్ లీగ్ చరిత్రలో అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాళ్ల సరసన అభిషేక్ సగర్వంగా నిలిచాడు. ఈ యువ ఆటగాడి అద్భుత ప్రదర్శనతో హైదరాబాద్ అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. గ్యాలరీల్లో కూర్చున్న ప్రేక్షకులు అతని ప్రతి షాట్‌ను ఉత్సాహంగా ఆస్వాదిస్తూ కేరింతలు కొట్టారు. ఒకవైపు పిచ్ బ్యాటింగ్‌కు పూర్తిగా సహకరిస్తున్నా, విపరీతమైన ఒత్తిడి ఉండే ఇలాంటి పెద్ద మ్యాచ్‌లో ఎలాంటి బెరుకూ లేకుండా ఇంతటి విధ్వంసం సృష్టించడం అతని అపారమైన ప్రతిభకు అద్దం పడుతోంది. రాబోయే మ్యాచ్‌లలో కూడా ఇదే ఫామ్ కొనసాగిస్తే సన్‌రైజర్స్ జట్టుకు టైటిల్ దక్కడం ఖాయమని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఇన్నింగ్స్ తో టోర్నీలోనే అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్‌గా అభిషేక్ తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు.

# బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం..

**ప్రమాద స్థలాన్ని సందర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**



**పెగడపల్లి, ఏప్రిల్ 19 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం పరిధిలో ని నందగిరి గ్రామంలో హార్వెస్టర్ బావిలో పడ్డ ప్రమాద స్థలాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.


మరణించిన హార్వెస్టర్ డ్రైవర్ మధు,మృతదేహాన్ని బయటకు తీసే చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రమాదానికి కారణమైన బావిని మంత్రి పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీయటానికి తగిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ను ఫోన్ లో మంత్రి ఆదేశించారు. మృతదేహం వెలికి తీసిన తర్వాత పోస్టుమార్టం అయ్యేవరకు అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు కాంగ్రెస్ మండల నాయకులు బాధిత కుటుంబానికి అండగా నిలవాలి మంత్రి సూచించారు.

నందగిరి గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న బావితో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు సోమవారం నందగిరి గ్రామాన్ని సందర్శించి తగిన జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి ఫోన్ లో అధికారులను ఆదేశించారు.





# జెర్సీ రంగు మారినప్పటికీ జోరు తగ్గని కోహ్లీ



సాధారణంగా తమ సంప్రదాయ ఎరుపు రంగు జెర్సీలో అద్భుతాలు చేసే విరాట్ కోహ్లీ, ఆకుపచ్చ జెర్సీలో కూడా మంచి రికార్డులనే నమోదు చేశాడు. ఇప్పటివరకు గ్రీన్ జెర్సీలో 15 ఇన్నింగ్స్‌లు ఆడిన కింగ్ కోహ్లీ 142 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 522 పరుగులు సాధించాడు. ఇందులో ఐదు అర్ధ శతకాలు, ఒక అద్భుతమైన శతకం కూడా ఉన్నాయి. ఈ జెర్సీలో బరిలోకి దిగినప్పుడు అతడు ఏకంగా 32 ఫోర్లు, 24 సిక్సర్లు బాది అభిమానులను అలరించాడు. జట్టు జెర్సీ రంగు మారినప్పటికీ తన బ్యాటింగ్ జోరు తగ్గలేదని కోహ్లీ నిరూపించాడు.గ్రీన్ జెర్సీలో విరాట్ కోహ్లీ కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ 2016లో నమోదైంది. ఆ సీజన్‌లో రికార్డు స్థాయిలో 973 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. గుజరాత్ లయన్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తోటి ఆటగాడు ఏబీ డివిలియర్స్ తో కలిసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 55 బంతుల్లోనే 198 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 109 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కోహ్లీ ఆడిన ఆ చారిత్రాత్మక ఇన్నింగ్స్ వల్ల ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ 144 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. గ్రీన్ జెర్సీలో ఆర్సీబీకి లభించిన అతిపెద్ద విజయం ఇదే కావడం విశేషం.2013 నుంచి 2019 వరకు ఆకుపచ్చ జెర్సీలో అదరగొట్టిన కోహ్లీ, ఆ తర్వాత కొన్నేళ్ల పాటు కాస్త ఇబ్బంది పడ్డాడు. ముఖ్యంగా 2021 నుంచి 2024 మధ్య కాలంలో కోల్‌కతా, హైదరాబాద్, రాజస్థాన్ జట్లపై వరుసగా 5, 0, 0, 18 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. ఈ నాలుగు మ్యాచ్‌లలో పరుగులు రాబట్టడంలో తీవ్రంగా తడబడ్డాడు.అయితే, 2025 సీజన్‌లో జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్ పై మ్యాచ్ విన్నింగ్ అర్ధ శతకం సాధించి మళ్లీ తన లయ అందుకున్నాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రెండు అద్భుతమైన షాట్లతో మంచి టచ్‌లో కనిపించినప్పటికీ.. 19 పరుగుల వద్ద లుంగీ ఎంగిడి బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో విరాట్ కోహ్లీ ప్రయాణం ఆసక్తికరంగా సాగుతోంది. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కొనసాగుతున్న కోహ్లీ.. ఈసారి తన స్ట్రైక్ రేట్‌ను మెరుగుపరుచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాడు. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో 158 స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు సాధించాడు. ఇందులో రెండు అర్ధ శతకాలు కూడా ఉన్నాయి. అయితే, జట్టు కోసం వేగంగా పరుగులు సాధించే క్రమంలో విరాట్ తరచూ 20 లేదా 30 పరుగుల వ్యవధిలోనే తన వికెట్ కోల్పోతుండటం గమనార్హం.

## ధోనీ అభిమానులకు శుభవార్త

టీమిండియా మాజీ కెప్టెన్, సీఎస్కే దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ అభిమానులకు ఓ శుభవార్త అందింది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభం నుంచి గాయం కారణంగా మైదానానికి దూరంగా ఉన్న ఎంఎస్ ధోనీ.. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరగబోయే మ్యాచ్ కోసం జట్టు సభ్యులతో కలిసి హైదరాబాద్ చేరుకున్నాడు. సీఎస్కే తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ఎంఎస్ ధోనీ టీమ్ బస్సులో ప్రయాణిస్తున్న వీడియోను పోస్ట్ చేయడంతో ఈ రాత్రి మ్యాచ్‌లో 'తలా' బరిలోకి దిగుతాడా లేదా అనే ఉత్కంఠ నెలకొంది.చీలమండ గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఎంఎస్ ధోనీ కోలుకోవడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుందని గతంలో ఫ్రాంచైజీ పేర్కొంది. ప్రస్తుతం ఆ గడువు ముగియడం, జట్టుతో కలిసి ఆయన హైదరాబాద్‌కు ప్రయాణించడంతో అభిమానుల్లో ఆశలు చిగురించాయి. అయితే మైదానంలో ధోనీ ప్రాక్టీస్ సెషన్లను గమనిస్తే ఆయన ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది.తాజా సమాచారం ప్రకారం.. ఎంఎస్ ధోనీ నెట్స్‌లో కేవలం లైట్ ప్రాక్టీస్ మాత్రమే చేస్తున్నాడు. ధోనీ ఇంకా పూర్తి బలంతో బ్యాటింగ్ చేయడం లేదని.. కేవలం త్రో-డౌన్లను మాత్రమే ఎదుర్కొంటున్నాడని తెలుస్తోంది. అలాగే కీపింగ్ ప్రాక్టీస్ కూడా ఇంకా మొదలుపెట్టలేదని సమాచారం. గత మ్యాచ్‌లకు జట్టుతో ప్రయాణించని ధోనీ.. ఈ సారి హైదరాబాద్‌కు రావడం సానుకూల అంశమే అయినప్పటికీ.. ఆయన నేరుగా తుది జట్టులోకి వస్తాడా అన్నది సందిగ్ధంగానే ఉంది.ఐపీఎల్ చరిత్రలో 278 మ్యాచ్‌లు ఆడి 5,439 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్న ఎంఎస్ ధోనీ.. సీఎస్కేకు వెన్నెముక వంటి వాడు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్.. తమ సొంత మైదానంలో గెలవాలని పట్టుదలతో ఉంది. మరోవైపు వరుస విజయాల జోరు మీదున్న చెన్నై.. ధోనీ రాకతో మరింత ఉత్సాహంగా ఉంది. మరి 44 ఏళ్ల ఈ గ్రేట్ ఫినిషర్ ఉప్పల్ స్టేడియంలో మెరుపులు మెరిపిస్తారో లేదో మరికొద్ది గంటల్లో తేలిపోనుంది.

# మంత్రి పర్యటనలో జేబు దొంగల హస్త లాఘవం



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 19 చట్టం ప్రతినిధి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటన సందర్భంగా 18 వ తారీకు జరిగిన ఆలయ సందర్శన సందర్భంగా జేబుదొంగలు హల్చల్ చేశారు. ఆగిరిపల్లి మండలం ఈదర అడ్డరోడ్డు వద్ద గల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద సారథి వచ్చినప్పుడు జరిగిన హడావుడిలో ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు నివాసి నలుకుర్తి రమేష్ కు చెందిన 25,500 రూపాయలు తస్కరించబడ్డాయి .వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితము లభించలేదు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.

# నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలి

**లూసిఫర్ బై ఎచ్ పీ కి స్పష్టం చేసిన హైకోర్టు**

**హైదరాబాద్, ఏప్రిల్ :19, చట్టం :** లూసిఫర్ బై హెచ్ పీ కాఫీ లాంజ్ స్థానిక పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు గురువారం కొట్టివేసింది. కాఫీ లాంజ్ యజమాని లేఖరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాఫీ లాంజ్లో నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని, కేవలం 21 ఏళ్లు నిండిన వారిని మాత్రమే అనుమతించాలని కోర్టు స్పష్టం చేసినట్లు తెలిపారు. లూసిఫర్ బై హెచ్ పీ పై ఈ ఏడాది ఫిబ్రవరిలో పంజగుట్ట పోలీసులు నమోదు చేసిన కేసును కోర్టు అదే నెల 16న కొట్టేసిందన్నారు. ఇటీవల బంజారాహిల్స్ పోలీ సులు అదే సంస్థకు చెందిన మరో బ్రాంచ్ పై దాడి చేసి కేసు నమోదు చేశార ని, ఆ సమయంలో అక్కడ ఉన్న వినియోగదారులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. దీనిపై తాము హైకోర్టులో సవాల్ చేయగా న్యాయ స్థానం గురువారం ఎఫ్ ఐ ఆర్ క్వాష్ చేసినట్లు చెప్పారు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999